నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

రైల్వేగేట్ వద్ద నిలిచిన లారీ

• అర్సపల్లి గేట్ దగ్గర ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ అర్సపల్లి రైల్వే గేట్ దగ్గర లోడుతో ఉన్న ఒక లారీ దిగబడంతో మంగళవారం సుమారుగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వాహనదారులు అనేక ఇక్కట్లు ఎదుర్కొన్నారు. చివరకు మెకానిక్‌లు వచ్చి వేరే దగ్గరికి తరలించడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు.



సఖి కేంద్రంలో కేసు వర్కర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

పద్మపాని సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్సీ వారి నిర్వహణలో ఉన్న సఖి కేంద్రంలో కేసు వర్కర్ పోస్టుని భర్తీ చేయుటకు అర్హత గల మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పద్మపాని సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్సీ డైరెక్టర్ కే. సత్యనారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక పోస్టు ఉందని, మహిళలకే మాత్రమేనని పేర్కొన్నారు. బ్యాచిలర్ డిగ్రీ ఇన్ లా, సోషల్ వర్క్, సోషల్ సైన్స్, సైకాలజీ అనుభవం 3 సంవత్సరాలు, వర్కింగ్ అండ్ ఉమెన్ రిలేటెడ్, రిలవెంట్ గవర్నమెంట్ లేదా నాన్ గవర్నమెంట్ ప్రాజెక్ట్స్, ప్రో గ్రామ్స్, స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు ల్యాండ్ లైన్ నెంబర్ :08468 223232, సెల్ నెంబర్ : 7386276181ను సంప్రదించాలని ఆయన ప్రకటనలో కోరారు.

బావ గొంతుకోసిన బామ్మర్ది

• మద్యం సేవించి మాటామాట పెరగడంతో దారుణ ఘటన
• ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-లింగంపేట్

వరుసకు బావ అయ్యే వ్యక్తిపై బామ్మర్ది గొంతు కోసన ఘటన లింగంపేట్ మండలం లోని మేంగారం గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనాల్ గ్రామానికి చెందిన నీల స్వామి దగ్గరకు అతని బామ్మర్ది నవీన్ కోమటిపల్లి నుండి వచ్చి బావను మేంగారం గ్రామంలో కల్లు తాగుదామని తీసుకెళ్లాడు. ఇద్దరు కలిసి కల్లు దుకాణంలో కల్లు తాగారు. కల్లు తాగుతున్న సమయంలో మాట మాట పెరిగి ఆవేశాలకు రావడంతో బామర్ది నవీన్.. తన బావ అయిన నీలస్వామి గొంతు కోసి పరారయ్యారు. తీవ్ర గాయాలపాలైన స్వామిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వా సుపత్రికి తరలించారు.

బామ్మర్ది జాన్కంపల్లి గ్రామం నుండి కోమటిపల్లి గ్రామానికి ఇల్లరికం వచ్చారు. కుటుంబ కలహాలతోనా లేక వేరే కారణాలు ఉన్నాయా తెలియాల్సి ఉంది. ఒక పథకం ప్రకారమే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



మృతి చెందిన నీలస్వామి

టీబీ నివారణపై అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఆశా వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యేమిమా మాట్లాడుతూ పెద్దలకు టీబి వ్యాధి రాకుండా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అనే కొత్త ప్రోగ్రామ్‌ని గవర్నమెంటు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. అందుకే ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. నెలరోజుల్లో లబ్ధిదారుల ఎంపిక సర్వే చేయాలని ఆశలకు సూచించారు. 18 సంవత్సరాల పైబడిన వారందరికీ కూడా బీసీజీ వ్యాక్సినేషన్ ఇవ్వడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. జూన్ 20 నాడు నులిపురుగుల దినోత్సవం అన్ని అంగన్వాడీ సెంటర్లు, ప్రైవేట్ స్కూళ్లు, గవర్నమెంట్ స్కూల్లలో జూనియర్ కాలేజీలు, హాస్టల్లలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వాలని సూచించారు. ఆరోజు మిస్ అయిన పిల్లలకు 27 నాడు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి యేమిమా





• మాజీ మంత్రుల దారెటు..? • పోచారం, వేముల కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ప్రచారం
• అమెరికా పర్యటనలో వేముల.. • హుటాహుటిన తరలివెళ్లిన తమ్ముడు అజయ్‌రెడ్డి
• తనయుల కోసం తండ్రి పోచారం త్యాగం • శ్రీనివాస్‌రెడ్డిని రానివ్వబోమంటూ కాంగ్రెస్ నాయకుల ప్రకటన

బీఆర్ఎస్‌కు టాటా..

హస్తం బాట?

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్/వర్ని

మాజీ మంత్రులు, తాజా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. అమెరికా పర్యటనలో వేముల ప్రశాంత్‌రెడ్డి ఉండగా.. తాజాగా సోమవారం ఆయన తమ్ముడు అజయ్‌కుమార్‌రెడ్డి హుటాహుటిన అక్కడికి వెళ్లడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. చర్చలు చేపట్టేందుకు అక్కడికి వెళ్లినట్టు సమాచారం. అయితే ఈ విషయాన్ని అటు కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఖండించకపోవడం గమనార్హం. కాగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన కుమారుల రాజకీయ భవిష్యత్ కోసం త్వరలో కాంగ్రెస్‌లో చేరుతారని స్థానికంగా ప్రచారం కొనసాగుతోంది. అయితే ఆయన రాకను స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్‌లోకి రానివ్వొద్దంటూ ఏకంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి మరి రాష్ట్ర హై కమాండ్‌ను కోరుతున్నారు.





అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 స్థానాలకు గాను బీఆర్ఎస్ పార్టీ కేవలం బాన్సువాడ, బాల్కొండ స్థానాల్లోనే గెలిచింది. బాన్సువాడలో మాజీ స్పీకర్, మాజీ మంత్రి పోచారం గెలుపొందగా, బాల్కొండలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన విషయం విధితమే. అయితే తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో అటు వేములతో పాటు ఇటు పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టు సమాచారం.

వేముల ప్రశాంత్‌రెడ్డి 2014లో బాల్కొండ నుంచి గెలిచిన సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఆయనకు మిషన్ భగీరథ కార్పోరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టారు. మరోసారి గెలిపిస్తే పెద్దపదవి ఇస్తానని 2018 ఎన్నికల్లో స్థానికులకు హామీ ఇచ్చినట్టుగానే ఆర్అండ్‌బీ శాఖతో పాటు శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి పదవి వరించింది. అయితే తాజాగా బీఆర్ఎస్ డీలా పడిపోగా.. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం గత పనులపై వరుస సమీక్షలు నిర్వహిస్తోంది. తాజాగా మిషన్ భగీరథ కనెక్షన్‌లపై ఇంటింటి నల్లాల సర్వే సైతం చేయిస్తుంది. దీంతో పాటు ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన పనులు, బిల్లుల కేటాయింపు తదితర అంశాలపై పరిశీలిస్తుంది. అయితే వేముల హయాంలో అనేక పనుల కాంట్రాక్ట్ ఆయనకు సమీప బంధువుకు అప్పగించినట్టు సమాచారం. అయితే బిల్లుల మంజూరు కోసం సదరు బంధువును గతంలోనే కాంగ్రెస్‌లోకి పంపిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన చేరికలో బొమ్మ మహేశ్‌కుమార్ కీలకంగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. అమెరికా నుండే చర్చలు నడుస్తున్నట్టు వినికిడి. ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తూ.. వేముల ప్రశాంత్ రెడ్డి తమ్ముడు అజయ్ రెడ్డి సోమవారం అమెరికా వెళ్ళాడు. ప్రశాంత్ రెడ్డి పార్టీ మారుతారని నియోజవర్గంలోని కార్యకర్తలు, నాయకులు గత 10 రోజులుగా చర్చించుకుంటున్నారు. ఎక్కడ నలుగురు చేరినా ఇదే విషయం బలంగా చర్చకు వస్తుంది. మాజీ మంత్రి అమెరికా పర్యటన ముగించుకుని వస్తే గాని ఈ విషయానికి తెరపడేట్టులేదు. అటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇటు బీఆర్ఎస్ నాయకులు సైతం పార్టీ మార్పుపై సుముఖతం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.

తనయుల కోసం తండ్రి పోచారం త్యాగం..

మాజీ మంత్రి, స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరుతారని అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రచారం జరిగింది. అయితే ఎంపీ అభ్యర్థిగా తన కొడుకు పోచారం భాస్కర్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరినా.. అందుకు బీఆర్ఎస్ అధినేత అంగీకరించ కపోవడం విధితమే. బాన్సువాడలో చేపట్టిన అనేక అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ ఆయన మరో తనయుడు పోచారం సురేందర్‌రెడ్డి కంపెనీకి కాంట్రాక్ట్‌లు అప్పగించేవారు. ప్రస్తుతం వాటి బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం. తనయుల కోసం పోచారం పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నట్టు వినికిడి. గతంలో టీడీపీలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి కలిసి పని చేశారు. ఈ నేపథ్యంలో చర్చలు సాగుతున్నట్టు సమాచారం.

పోచారం రాకను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు..

అయితే పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాకను స్థానిక కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ ప్రెస్‌మీట్‌లు పెట్టి కాంగ్రెస్ అధిష్టానానికి విన్నవిస్తున్నారు. మంత్రి పదవి లేదని, అందుకోసమే పార్టీకి వస్తున్నట్టు వారు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులను ముప్పతిప్పలు పెట్టారని ఈ విషయాలన్ని రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటున్నారు.

పనికితగ్గ ఫలితమెన్నడు..?

• కనీస వేతనానికి మున్సిపల్ కార్మికులు దూరం
• సామగ్రి పంపిణీలో సైతం నిర్లక్ష్యం
• పీఎఫ్ కట్ చేస్తున్నా.. అకౌంట్‌లో జమచేయని వైనం
• రెండు సంవత్సరాలుగా డ్రెస్సులు లేవు
• ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ కార్మికులు



నవతెలంగాణ-కామారెడ్డి

మురుగు, చెత్తాచెదారం తొలగిస్తూ పట్టణ కేంద్రాలను అందంగా తీర్చుదిద్దుతున్న మున్సిపల్ కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు కమ్ముకుంటున్నాయి. పనిచేసేందుకు సామగ్రి ఇవ్వక, సరిపడా చీపుర్లు ఇవ్వకపోవడంతో కార్మికులు సొంత డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది. ఇంత చేస్తున్నా. కనీస వేతనానికి ఆమడ దూరంలో ఉన్నారు. పనికి తగ్గ ఫలితం దక్కడం లేదు. దీనికి తోడు పీఎఫ్ కట్ చేస్తున్నట్టు చెబుతున్నా.. వారి ఫీఎఫ్ అకౌంట్‌లో మాత్రం డబ్బులు జమకావడం లేదని కార్మికులు వాపోతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి సమగ్రి అందజేసి కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్ డబ్బులు జమ చేయాలని కోరుతున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కామారెడ్డితో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి మూడు మున్సిపల్ కేంద్రాలున్నాయి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం వాటర్ వర్క్స్ డ్రైవర్స్ తదితర విభాగాల్లో 480 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 100 మంది కొత్తవారు కాగా 30 మంది మాత్రమే పెర్మనెంట్ ఉద్యోగులుగా ఉన్నారు. ఈమధ్య కొత్తగా జాయిన్ అయిన వంద మంది మున్సిపల్ కార్మికులకు జీవో ప్రకారం 16,600 వేతనాన్ని ఇవ్వడం లేదు కేవలం 12000 మాత్రమే చెల్లిస్తున్నారు. ఎల్లారెడ్డిలో 55, బాన్సువాడలో 155 మంది మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు.

అయితే కామారెడ్డి మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ అధికారులు పిఎఫ్ కట్ చేసిన సదరు డబ్బులు జమకావాల్సి ఉండగా.. సుమారు నాలుగు కోట్ల వరకు బకాయి ఉండగా, బాన్సువాడలో మూడు కోట్ల వరకు, ఎల్లారెడ్డిలో రెండు కోట్ల వరకు మున్సిపల్ అధికారులు కార్మికుల పిఎఫ్ అకౌంట్ లో జమ చేయవలసి ఉంది. కార్మికులు పలు మార్లు విన్నవించుకున్నా.. ఆందోళనలు చేపట్టినా అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిసారి హామీలతోనే సరిపెడుతున్నారు.

పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు అకౌంట్‌లో జమచేయాలి



కార్మికుల వేతనాల నుండి కట్ చేస్తున్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను మున్సిపల్ అధికారులు వెంటనే పిఎఫ్ అకౌంట్‌లో జమ చేయాలి. పారిశుధ్య కార్మికులకు కావలసిన పనిముట్లను వెంటనే అందించాలి. మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనంతో పాటు కనీస వేతనం రూ.21000 అమలు చేయాలి.

సీఐటీయూ మున్సిపల్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు రాజనర్సు

మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం



మున్సిపల్ చైర్పర్సన్‌గా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రజల సమస్యలతో పాటు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను. ప్రతినిత్యం ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి వచ్చిన మరీక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నాను. కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా డ్రెస్సులు కానీ మరి ఇతర సదుపాయాలు కానీ లేవు అనేది వాస్తవం. ఈ మధ్య జరిగిన మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కారం కోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించాము. త్వరలోనే వారికి కావలసిన మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాము.

మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

పనిచెప్తారు.. సామగ్రి ఇవ్వరు..

రెండు సంవత్సరాలుగా కామారెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కావలసిన సామాగ్రిని అందించడం లేదు. కొన్ని పనిముట్లు చీపుర్లు లాంటివి నెలకు 6 చొప్పున వీధులను శుభ్రం చేయడానికి అందిస్తున్నారు.. అయితే డ్రెస్సులు కానీ, బ్లౌజులు, షూలు తతర వాటిని అందించడం లేదని కార్మికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు నెలకు 6 చీపురులను ఇస్తున్నా అవి తమకు సరిపోవటం లేదని బయట తమ సొత డబ్బులు పెట్టి చీపురులను కొనుగోలు చేస్తున్నట్టు కార్మికులు వాపోతున్నారు. కొత్తవి కొనుగోలు చేయకపోతే ఊడ్చేసమయంలో తమ నడుములు పోతున్నాయని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

కామారెడ్డి మున్సిపల్ లో పీఎఫ్, ఈఎస్ఐ కార్మికుల వేతనాలు నుండి కట్ చేస్తున్నా అవి పిఎఫ్, ఈఎస్ఐ అకౌంట్ లో అధికారులు డబ్బులు జమ చేయడం లేదు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గత జనవరి నుండి పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు చెల్లిస్తున్నారని కార్మికుల పేర్కొన్నారు. బాన్సువాడలో ఆరు సంవత్సరాలుగా తమ వేతనాలు నుండి పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్ చేసుకుంటున్నారని వాటి మాత్రం అకౌంట్లో జమ చేయడం లేదని కార్మికుల వాపోతున్నారు. గత ఆరు సంవత్సరాల నుండి బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 155 మంది విధులు నిర్వహిస్తుండగా కేవలం 99 మందికి మాత్రమే పిఎఫ్, ఈఎస్ఐ ఒకటే సంవత్సరం చెల్లించాలని కార్మికుల పేర్కొంటున్నారు. అలాగే తమకు కేటగిరీగా వారిగా వేతనాలు చెల్లించాలని, గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి కార్మికునికి నెలకు రూ.1000 పెంచుతూ జీవో జారీ చేశారని ఆజీఒను ఇప్పటివరకు అధికారులు అమలు అమలు చేయడం లేదన్నారు. సుప్రీంకోర్టు పనికి తగిన వేతనం ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు.

పనికి తగిన వేతనం ఇవ్వాలి



ఏసీలలో కూర్చొని వీధులు నిర్వహించే వారికి లక్షల్లో వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం, ప్రజలకు ఎలాం టి రోగాలు రాకుండా కాపాడే వృత్తిలో ఉండి విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు పెంచుతూ రెగ్యులరైజ్ చేయాలి. ఏ ప్రభుత్వ ఉద్యోగులు చేయలేని పనిని కేవలం పారిశుద్ధ కార్మికులు మాత్రమే చేస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు డ్రైనేజీలు శుభ్రం చేయడం తదితర వికా రమైన పనులను చేస్తూ తమ సేవలను అంది స్తున్నారు. అలాంటి కార్మికులను ప్రభుత్వం వెం టనే రెగ్యులరైజ్ చేసి వేతనాలు పెంచాలి. వందలాది మంది కార్మికుల వేతనాల నుండి పీఎఫ్ ఈఎస్ఐ కోసం కట్ చేస్తున్న డబ్బులను మున్సిపల్ అధికారులు వెంటనే అకౌంట్లో జమ చేయాలి.

ఏఐటీయూసీ నాయకులు లక్ష్మణ్

పలకరించిన తొలకరి

నవతెలంగాణ-మద్నూర్

రైతుల ఎదురుచూపులు ఎట్టకేలకు ఫలించారు. మంగళవారం మద్నూర్ మండలం వ్యాప్తంగా తొలకరి పలకరించింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో తొలకరి వర్షం కురిసింది. ఇలాంటి తొలకరి వర్షం మరింతగా కురిస్తే వానాకాలం పంట సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని చర్చలు రైతుల్లో వ్యక్తం చేశారు. జూన్ మొదటి నుంచి వర్షం కోసం రైతన్నలు ఎదురుచూస్తూనే ఉన్నారు. మంగళవారం కురిసిన వర్షం రైతన్నల ఎదురుచూపుకు తెరదించుతూ కొంతమేరకు ఆనందాన్ని కలిగించింది. ఆకాశమంత మేఘావృతమై ఉండడంతో వర్షం జోరుగా కురిసే అవకాశం ఉన్నట్టు ఆకాశాన్ని బట్టి రైతన్నలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇలాంటి అడపాదడప వర్షం కురిసిన రైతన్నలు పంట సాగును ప్రారంభిస్తారు.



బోరు మోటర్ కేబుల్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల శివారులోని గండి చెరువు సమీపంలో గల పల్లపు అంజయ్యకు చెందిన పంట పొలంలోని బోరు మోటర్ కేబుల్ వైర్ ను గుర్తు తెలియని దుండగులు దొంగలించి ఎత్తుకెళ్లినట్లు బాధితుడు అంజయ్య తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటన తెలిసి చుట్టుపక్కల రైతులు సైతం పంట పొలాల బోరుబావుల దగ్గర వ్యవసాయ పనిముట్లు,బోరు మోటార్లకు సంబంధించిన పరికరాలు, వస్తువులు వదిలి ఉంచేందుకు రైతులు జంకుతున్నారు. ఇటీవల వరుస దొంగతనాలతో దొంగల భయం ఎక్కువై రైతులు ఆందోళనకు గురవుతున్నారు.



ఘనంగా స్వామివారి కళ్యాణం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 'శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి' వారి కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వచ్చే భక్తుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పిస్తూ సేవలందించారు. భక్తుల నడుమ స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న పలువురు

వడ్ల లారీ బోల్తా

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని ఒక రైస్ మిల్ నుంచి కోటగిరి వైపుగా వస్తున్న వడ్ల లారీ రాంపూర్ ప్రధాన రహదారి పక్కన పొలాల్లో బోల్తాపడింది. పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



బోల్తా పడ్డ వడ్ల లారీ

నరికిన చెట్లను పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-నందిపేట్

హరితహారంలో భాగంగా కుద్వాన్‌పూర్ గ్రామ ముఖ ద్వారం వద్ద ఇరువైపులా పెంచిన చెట్లను నరికివేసిన వాటిని పంచాయతీ కార్యదర్శి నరేష్ పరిశీలించారు. మంగళవారం నవతెలంగాణ పత్రికలో వచ్చిన హరితహారం చెట్ల నరికివేత అనే కథనానికి ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూరుగు చెట్ల నుంచి వచ్చే దూది వల్ల రోడ్డు వెంబడి వెళ్ళే వాహనదారులకు కొంత ఇబ్బంది అవుతుందన్న భావనతో వాటిని నరికివేశామని ఆయన సమాధానమిచ్చారు. వాటి స్థానంలో వేరే మొక్కలు నాటించినట్టు తెలిపారు. అయితే రోడ్డు వెంబడి ఉన్న వ్యవసాయ భూములకు చెట్లు అడ్డుగా వస్తున్నాయనే ఎవరూ చూడని సమయంలో వాటిని కొందరు నరికి వేస్తున్నట్లు గ్రామస్తులు చెప్పడం గమనార్హం.


పనులను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

కస్తూర్బాలో పాఠ్యపుస్తకాల పంపిణీ


పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న జిల్లా జెడ్పీ చైర్మన్ డి. విఠల్‌రావు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పాఠ్యపుస్తకాలను జిల్లా జెడ్పీ చైర్మన్ డి.విఠల్‌రావు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను అందజేశారు. విద్యార్థినీలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి క్రాంతి, మండల విద్యాశాఖ అధికారి రాజ్ గంగారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, ఎంపిటిసి వెంకటేశ్వర్‌రావు, పాఠశాల ప్రత్యేక అధికారిని ప్రగతి, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన


క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నివారణకు అడల్ట్ బి.సి.జి టీకా గురించి ఆసుపత్రి సిబ్బంది, ఆశావర్కర్లకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఆశావర్కర్లు తమ గ్రామాలలో సర్వే నిర్వహించి టీకా పొందుటకు అర్హులను గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.సంతోష్, డా.ప్రకాశ్ కుమార్, రవి గౌడ్, లావణ్య ప్రవీణ్‌రెడ్డి, శశి భూషణ్, లక్ష్మి, ప్రసాద్‌గౌడ్, సిబ్బంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు సుప్రజా, మంచిప్ప మాజీ ఉపసర్పంచ్ జగదీష్ తదితరులు కలిసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుప్రజ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించే తల్లిదండ్రులందరూ తమ డబ్బులను వృథా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని విద్యతో పాటు క్రమశిక్షణ, మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఈరోజుల్లో చాలామంది ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ ప్రభుత్వ బడిలో చదివిన వారేనని, ప్రతి ఒక్క తల్లితండ్రి ఆలోచించి అనవసరమైన ఆర్థిక భారంతో ఇబ్బందులు పడకుండా తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రమేష్
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, లేదంటే ఆందోళనకు పూనుకుంటామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా కార్యదర్శి ఆర్.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు అనుబంధం) ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతీ వర్కర్స్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్స్ వేధింపులను ఆపివేయాలనే డిమాండ్స్‌తో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తదనంతరం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో 'అన్నామో రామచంద్ర అనాల్సిన' దుస్థితి నెలకొన్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా 1000 మందికి పైగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది వేతన బకాయిల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. గ్రామాల్లో అతి తక్కువ వేతనానికి పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు దాదాపు 3 నెలల నుండి 7 నెలల వరకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రామానికి సేవ చేస్తున్నారని.. ఇలాంటి శ్రమజీవులకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలనే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాల్సింది పోయి.. జిల్లా వ్యాప్తంగా పెద్ద గ్రామపంచాయతీలో 3 నెలల నుంచి 5 నెలల వరకు చిన్న గ్రామపంచాయతీలో 7 నెలల వరకు జీతాలు ఇవ్వని దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి జీతాలు రాకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయి?, వాళ్ళు ఏం తిని బతుకుతారనే సోయి ప్రభుత్వానికి ఉండాలని సూచించారు. నెలకు కేవలం 9500 మాత్రమే ఇస్తున్నారని, అవికూడా ప్రతినెల సమయానికి రాకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. వారు పని చేయలేని స్థితిలోకి వెళుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులకు, ఎంపిఓ, ఎంపీడీవోలకు చెబితే గ్రామ పంచాయతీ అకౌంట్‌లో డబ్బులు లేవంటూ తప్పించుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదని వివరించారు. కార్మికుల నెలల తరబడి వేతనాలు లేకుండా ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కార్మికులు సరిగా పనిచేయాలంటే ప్రతి నెల తప్పకుండా వేతనాలను సమయానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బకాయిగా ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఇకమీదట ప్రతినెలా సమయానికి వేతనాలు ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున కార్మికులతో ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.సత్తెమ్మ, ఏఐపికేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కిషన్, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, కె.ఆశిష్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆశన్న, సాయిలు, దశరథ్, లింగం, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అంజేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు


ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

రేపు జాతీయ నులి పురుగుల దినోత్సవం

- పకడ్బందీగా నిర్వహించాలి
- ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్

జూన్ 20న గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఉప వైద్యాధికారి డాక్టర్ విద్య, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమత, వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. అన్ని ప్రైవేట్ స్కూల్స్, గవర్నమెంట్ స్కూల్స్‌లలో విద్యార్థులకు అల్బెండోజల్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలని సూచించారు. ఒక సంవత్సరం చిన్నారి నుంచి 19 సంవత్సరాల వయస్సుగల వారికి ఈ టాబ్లెట్లు పంపిణీ చేయాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల నుండి మొదలుకొని కాలేజీలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం జరపాలని సూచించారు. ఒక సంవత్సరం వయస్సు పిల్లల నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ వేయాలని, ఆ పైబడిన వారికి ఒక టాబ్లెట్ వేయాలని సూచించారు. బోధన్ డివిజన్‌లో ఒక సంవత్సరం వయస ్సున్న పిల్లల నుంచి 19 సంవత్సరాల వయస ్సున్న 9,626 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజల్ టాబ్లెట్లు పంపిణీ చేయనున్నట్లు ఆర్డీఓ రాజేశ్వర్ తెలిపారు.


మాట్లాడుతున్న ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్

అనారోగ్యంతో బోర్గం పాఠశాల ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం పాఠశాల ఉపాధ్యాయులు ఈసంపల్లి గంగాధర్ అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సోమలింగంగౌడ్, సాయిరెడ్డి ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు మృతి చెందడంతో బోర్గం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.


గంగాధర్ (ఫైల్)

నేడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ శివాజీ చౌక్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు శివాజీ ఉత్సవ కమిటీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10:30 నిమిషాలకు లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణస్వామి మహారాజ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివ కుమార్ హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

వీధి దీపాలు బిగింపు

- పాలకులు మారినా.. సమస్యలు తీరట్లే కథనానికి స్పందన

నవతెలంగాణ-బోధన్

సాలూర మేజర్ గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో గత 15 రోజులుగా పలుచోట్ల వీధి దీపాలు వెలుగక చీకటి ఆవరించింది. దాంతో కాలనీవాసులు చీకటిలో విషపురుగుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇలా కాలనీవాసుల సమస్యలపై మంగళవారం నవతెలంగాణ దినపత్రికలో "పాలకులు మారినా.. సమస్యలు తీరట్లే" అంటు కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ సిబ్బంది ఎస్సీ కాలనీలో కొత్త వీధీ దీపాలను బిగించారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-భీంగల్

ఉపాధి హామీ చట్టం ద్వారా ఐదు ఎకరాలలోపు అనువైన భూమి కలిగి ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీ చిన్న సన్నకారు రైతుల నుండి పండ్ల తోటలు పెంపకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏపీవో నరసయ్య తెలిపారు. మామిడి, నిమ్మ, నారింజ, జీడిమామిడి, జామ, సీతాఫలం, సపోటా, ఆయిల్‌పామ్, నేరేడు, ఆపిల్, బేర్, దానిమ్మ, మునగ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి మొక్కలు అందుబాటులో ఉన్నాయని రెండు సంవత్సరాలు నిర్వహణ ఖర్చుతో పాటు ఉపాధి హామీ నిధులతో మొక్కలు నాటించనున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫీల్డ్ అసిస్టెంట్ లేదా పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని ఏపీఓ తెలిపారు.

తెలుగు విభాగంలో జి.ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని తెలుగు విభాగంలో పరిశోధక విద్యార్థి జి.ప్రసాద్‌కు సీనియర్ ప్రొఫెసర్ అయాచితం వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో 'నిజామాబాద్ జిల్లా పరమార్థిక్ సాహిత్యం- సమగ్ర పరిశీలన' అనే అంశంపై పరిశోధన జరిపారు. మంగళవారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్స్టర్నల్ ఎగ్జామినల్‌గా ప్రొఫెసర్ శంకర్ రావు చెన్నై యూనివర్సిటీ హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథంపై విస్తృతమైన ప్రశ్నలు లేవనెత్తారు. పరిశోధకురాలు అన్ని ప్రశ్నలకు ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చారు. ఈ పరిశోధన సమాజంలోని నిద్రాంశమైనా మానవీయ విలువలను శాంతిని ప్రధానంగా పార్థమాదిక సాహిత్యం అందిస్తుందని, సమాజ కళ్యాణనికై ఈ సాహిత్యం పాటుపడుతుందని ఆయన తెలిపారు. జి.ప్రసాద్ అందించిన జవాబులకు బహిరంగ మౌఖిక పరీక్షకు హాజరైన ప్రొఫెసర్లు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్‌డీ డిగ్రీకి ఆమోదం తెలిపారు. ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు తెలుగు విభాగ అధిపతి ప్రొఫెసర్ కే లావణ్య, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్ డాక్టర్ ఎం.అరుణ, ప్రొఫెసర్ డాక్టర్ కనకయ్య, డాక్టర్ లక్ష్మణ్ చక్రవర్తి, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్‌కు చెందిన రమణాచారి, ఎంసీఏకి చెందిన భ్రమరాంబిక, పరిశోధక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పరిశోధక విద్యార్థి జి.ప్రసాద్ మాట్లాడుతూ.. మా పర్యవేక్షకులు సీనియర్ ప్రొఫెసర్ అయాచితం వెంకటేశ్వరశర్మ ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చుకొని వైవాకు వచ్చారని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పరమార్థక అంశాలను వివరిస్తూ ఆశీర్వదించడం వారి సమక్షంలో పిహెచ్‌డి పట్టాను పొందడం ఆనందంగా ఉందన్నారు. ఈ వైవాకు వచ్చిన వారందరికీ, తనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.


డాక్టరేట్‌ను అందుకుంటున్న ప్రసాద్

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్‌చేయాలి

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-ఆర్మూర్

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్‌చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నరేందర్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి ఎంవిఐ వివేకానంద్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న బస్సులను సీజ్ చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో సీట్లకు మించి విద్యార్థులను తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అనిల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ధ్యాన తరగతులకు తరలిన పట్టణ వాసులు

నవతెలంగాణ-ఆర్మూర్

ధ్యాన భాగ్యనగర్ ట్రస్టు ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏడు రోజులపాటు జరిగే పత్రీజీ ధ్యాన జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమానికి మంగళవారం బయలుదేరారు. నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహ శక్తి క్షేతం ఆర్మూర్ నుంచి 60 మంది బస్సులో బయలుదేరి వెళ్లారు. పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ధ్యాన బంధువులు అందరూ తరలివెళ్లడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కష్టారెడ్డి, కోశాధికారి శ్రీ సుఖాల లక్ష్మణ్, పిరమిడ్ మాస్టర్లు డీకొండ శ్రీనివాస్, గురడి దేవిదాస్, వెల్మల్ భూమన్న, ఆర్మూర్ రమేష్, వెల్మల్ కిషన్, హేమంత్ కుమార్, నందిపేట్ మునీమ్, 60 మంది ధ్యాన బంధువులు తరలివెళ్లారు.


ధ్యాన తరగతులకు బయలుదేరిన పట్టణ వాసులు

రేపు ఉద్యోగమేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 20న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు ముతూట్ ఫైనాన్స్ నియామకాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ రేలషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, ఇంటర్న్ గ్రాడ్యుయేట్ ట్రైనీ ఉద్యోగులు ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియేట్, ఏదైనా డిగ్రీ, బిబిఏ, యంబిఏ, విద్యార్హత కలవారు అర్హులని, 18 నుంచి 30 సంవత్సరాల వరకు అభ్యర్థుల వయసు ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు శివాజీనగర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించే ఉద్యోగ మేళాకు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటలలోపు ఈ నెల 20న పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాలకు 9581768413, 9948748428, 6305743423, 9959456793 నెంబర్లను సంప్రదించాలని, అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్‌కార్డు, ఎస్ఎస్‌సి మెమో, ఫోటో తీసుకురావాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

డీ5 కెనాల్‌ను శుభ్రం చేయండి

ఎంపీడీవో శ్రీనివాస్

నవతెలంగాణ-జుక్కల్


పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

డీ5 కెనాల్‌లోని చెత్త, చెదారం శుభ్రం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కేమ్రాజ్ కల్లాలీ గ్రామంలోని కౌలాస్‌నాళా ప్రాజెక్ట్ డీ5 కెనాల్‌లో చెత్త, ముళ్ల పొదలు పెర్గి పోవడంతో నీటి ప్రవాహానికి అడ్డుగా మారడంతో రైతుల పంట పొలాలకు నీటిని అందించే క్రమంలో సమస్యలు వస్తుండటంతో జాతీయ ఉపాదీ హామీలో గ్రామానికి వచ్చే డీ5 కెనాల్‌ను శుభ్రం చేసి అడ్డంకులు తొలగించాలని గ్రామ సభ తీర్మానం చేశారు. పనులను ప్రారంభించారు. పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఎంపీడీవోతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన కాటేపల్లి నాయకులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్


ఎంపీని కలిసి నాయకులు

మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎంపీ సురేష్ శెట్కార్‌ను నారాయణఖేడ్‌లోని ఆయన ఇంట్లో కలిశారు. ఎంపీని శాలువాలతో సత్క రించారు. కాటేపల్లి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. పెద్ద కొడప్ గల్ మండలంలోనే కాటేపల్లి గ్రామం నుండి అధిక మెజార్టీ ఇచ్చారని ఎంపి ప్రశంసించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుతో కలిసి కాటేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎంపి హామి ఇచ్చారు. కార్యక్రమంలో కాటేపల్లి, నాయకులు మల్లప్ప పటేల్, మొగులాగౌడ్, గంగగౌడ్, విఠల్, క్రాంతికుమార్, హన్మాండ్లు, సాయులు, రవి,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న ఖరగ్ పాఠశాల

- నవతెలంగాణ కథనాలతో విద్యాశాఖాధికారుల్లో కదలిక
- నిత్యం పర్యవేక్షించాలంటూ కోరుతున్న స్థానికులు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని ఖరగ్ ప్రాథమిక పాఠశాల ఇంకా తెరుచుకొని ఖరగ్ పాఠశాల ఎంతఓకు సమాచారం లేదట గతేడాది సైతం మూడు నెలలు మూతే అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో నాలుగు రోజుల క్రితం ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. మంగళవారం ఆగ మేఘాల మీద విద్యాశాఖ అధికారులు ఖరగ్ పాఠశాలకు సంబంధిత ఉపాధ్యాయుడు వెళ్లలేకపోయినా మండల ఎంఆర్పి సిబ్బందిని పంపించి పాఠశాలలను తెరిపించారు. మద్నూర్ మండల కేంద్ర ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్లస్టర్ హెడ్మాస్టర్ అయిన రాజేందర్ నవతెలంగాణ దృష్టికి తీసుకువచ్చారు. మద్నూర్ మండలంలో విద్య వ్యవస్థ పట్ల పాఠశాలల కొనసాగింపు పట్ల మండల విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు సాక్ష్యం.. ఖరగ్ పాఠశాల అని గతేడాది సైతం మూడు నెలలు వరకు తెరవలేదు. నవతెలంగాణలో కథనం వచ్చిన తర్వాత హుటాహుటిన డిప్యూటేషన్‌పై ఓ ఉపాధ్యాయుడిని కేటాయించి తెరిపించారు. అయితే ఈసారి సైతం అదే నిర్లక్ష్యవైఖరి అవలంభించడం గమనార్హం.

ఈ మండలంలో ఏ గ్రామంలో ఏ పాఠశాలలో ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు పాఠశాలకు ప్రతిరోజు సమయపాలనతో ఉపాధ్యాయులు వస్తున్నారా లేక దుమ్ములు కొడుతున్నారా పర్యవేక్షించవలసిన ఉంది. అప్పుడే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందే అవకాశం ఉంటుంది. కానీ విద్యాశాఖ ఏమాత్రం ప్రత్యేకంగా దృష్టి పెట్టలేకపోతుందనే ఆరోపణలు మండల ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఈ వెనుకబడిన ప్రాంత మద్నూర్ మండలంలో విద్యావ్యవస్థను గాడి తప్పకుండా ముందుకు తీసుకు వెళ్లేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.


తెరుచుకున్న ఖరగ్ పాఠశాల.. తొలిరోజు హాజరైన విద్యార్థులు

కత్తితో దాడిఘటనపై ఫిర్యాదు

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు
- బెయిల్‌పై వచ్చిన నిందితులపై విచారణ


విచారణ చేపడుతున్న పోలీసులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

కత్తితో దాడి చేశారంటు బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వివరాల్లోకి వెళ్తే.. నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవ పల్లి గ్రామానికి చెందిన నాగయ్యపై సోమవారం రాత్రి కత్తితో దాడి జరిగినట్టు ఆయన బంధువు నార్ల సంగయ్య ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మంగళవారం ఎస్ఐ రాజు విచారణ చేపట్టారు. జూకంటి రమేష్, జూకంటి సాయిలు, పుట్ల శాం దాడికి వచ్చినట్టు ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు. నిందితుల్లో జూకంటి రమేశ్, జూకంటి సాయిలు గతంలో లైంగికదాడి ఘటనలో జైలు శిక్ష అనుభవించి బెయిల్‌పై ఏడాది క్రితం బయటకు వచ్చారు. నాగయ్య కూతురు విషయంలో గతంలో జూకంటి రమేశ్, సాయిలుతో గొడవలు జరగడంతో 18 నెలల క్రితం కేసు పెట్టడంతో వారు ఇద్దరు జైలుకు వెళ్లారు బెయిల్‌పై ఏడాది క్రితం విడుదల అయ్యారు. కాగా వారు తిరిగి తమపై కత్తితో దాడి చేసినట్టు ఫిర్యాదు అందడంతో విచారణ చేపడుతున్నట్టు ఎస్సై రాజు తెలిపారు

పల్లెల్లో బోనాల సందడి


బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్ల గ్రామంలో ఇటీవల నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో మంగళవారం నాడు గ్రామంలోని ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి ఆడపడుచులు నెత్తి మీద బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో యువకుల డీజే స్టెప్పులతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ రాజేశ్వరి సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు భాస్కర్, వెంకటరమణ, రాజయ్య,అంజయ్య, గోపాల్,రాములు, వెంకట్,బాలరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అడవి లింగాల గ్రామంలో ఎల్లమ్మ తల్లికి గ్రామంలోని మహిళలందరూ ఇంటింటి నుంచి బోనాలు ముస్తాబు చేసి ఊరేగింపుగా వచ్చి ఎల్లమ్మ తల్లి ఆలయంలో కొలువుదీరిన ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



నులి పురుగు నివారణ
దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం


రామారెడ్డిలో వైద్యారోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారులు

నవతెలంగాణ-రామారెడ్డి/కామారెడ్డి

జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిహెచ్‌సి వైద్యులు సురేష్ సూచిం చారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు, ఆశలకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ఒక సంవత్సరం పిల్లల నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లల వరకు ఈనెల 20వ తేదీ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆల్బెండజోల్ మాత్రలను అందించాలని, ఆ రోజు ఎవరైనా పిల్లలు తీసుకోకుంటే, తిరిగి 27వ తేదీన అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

- 1-19 ఏండ్ల వారికి

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి

కామారెడ్డి : జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా జూన్ 20న అల్బెండజోల్ మాత్రలు జిల్లా లోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలో 1-19 సంవత్సరాలు గల పిల్లలకు ఇవ్వనున్నట్టు వైద్యాధి కారులు తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని 1-19 సంవత్సరాలు గల పిల్లలకు తమ తల్లిదండ్రులు అల్బెండజోల్ మాత్రలు అందే విధంగా చూడాలని సూచించారు.

బీఈడ్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

నవతెలంగాణ-భిక్కనూర్



మండలంలోని అహ్మద్ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కల్పన ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్డి డాక్టరేట్ పట్టా పొందారు. రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కల్పన సన్రైజ్ విశ్వవిద్యాలయంలో ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. "ఎంపిరికల్ స్టడీ ఆన్ డెవలప్మెంట్ ఆఫ్ కెరియర్ ప్లానింగ్ విత్ రెస్పెక్ట్ టు కంటిన్యూయేషన్ ఆఫ్ హెూమ్ ఎన్విరాన్మెంట్ అండ్ లెవెల్ ఆఫ్ ఎంబిసియన్" అనే అంశంపై డాక్టర్ జగదీష్ బాబులాల్ రాథోడ్ ఆధ్వర్యంలో పరిశోధనలు చేసి యూనివర్సిటీలో సమర్పించారు. వాటిని పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు ఆమెకు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. తమకు డాక్టరేట్ రావడానికి పూర్తి సహకారం అందించిన యూనివర్సిటీ అధికారులు, కుటుంబ సభ్యులకు ఎంతో రుణపడి ఉంటానని కల్పన తెలిపారు. గ్రామానికి చెందిన ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల గ్రామస్తులు,కళాశాల సిబ్బంది ఆమెను అభినందించారు.

సౌత్ క్యాంప్‌లో పరిశోధక వివరాల ప్రదర్శన


పరిశోధన విద్యార్థులతో ప్రొఫెసర్‌లు

తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో జియో ఇన్ఫర్మాటిక్స్ విభాగంలో ఇద్దరు పరిశోధక విద్యార్థులు తమ పరిశోధన వివరాలను పరిశోధన కమిటీ ముందు వివరించారు. పరిశోధన కమిటీ తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ డీన్ ప్రో.ఆర్తి, సూపర్వైజర్ లు డా.కవిత తౌరాన్, డా.సుధాకర్ గౌడ్ అలాగే ఎక్స్టర్నల్ ప్రొఫెసర్‌లు కృష్ణ కుమారి, శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ, నగేశ్, ఉస్మానియా యూనివర్సిటీ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పరిశోధన వివరాలు తెలిపారు. ముందుగా జాగ్గం సతీష్ అనే విద్యార్థి "మంజీర సబ్ బేసిన్ ప్రాంతంలో భూగర్భ జలాల సంభావ్యత - పరిష్కారాలు" అనే అంశంపై వివరించారు. అనంతరం గౌతం విద్యార్థి తన పరిశోధన అయిన "జియో డైనమిక్స్ ఆఫ్ బారెన్ ఐలాండ్స్ వాల్కనాయిజం - ఇన్ సైట్స్ ఆఫ్ జియో స్పేషియల్ టెక్నాలజీ" వివరాలు తెలిపారు. పరిశోధన కమిటీ విద్యార్థులకు వైవా నిర్వహించి సంతృప్తికరమైన సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో డా.అక్తర్ అలీ,జియో ఇన్ఫర్మాటిక్స్ అధ్యాపకులు డా.సభిత, డా.ప్రతిజ్ఞ, డా. ఎస్. నారాయణ వివిధ విభాగాల అధ్యాపకులు, డా.మోహన్ బాబు, డా.హరిత, డా.లలిత, డా.అంజయ్య, డా.యలద్రి, డా.సునీత, డా.రమాదేవి, డా.సరిత, శ్రీకాంత, దిలీప్, డా.ఇంద్రకరణ్, డా.కనకయ్య,డా.శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చాలి

మున్సిపల్ అధికారులను ఆదేశించిన చైర్‌పర్సన్


రోడ్లపై ఉన్న గుంతలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ మెయిన్ రోడ్ లో గల ఉన్నా గుంతలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, మంగళవారం వెళ్లి గుంతలను పరిశీలించిన అనంతరం ఆమె మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ తొందరలో ఈ గుంతలను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో మరి ఎక్కడైనా ఇలాంటి గుంతలు ఉంటే వెంటనే వాటిని పూడ్చి పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోని, మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి వార్డ్ కౌన్సిలర్లు విజయ్ భాస్కర్ గౌడ్, పాత శివ కృష్ణమూర్తి, రామ్మోహన్, చాట్ల వంశీకృష్ణ, ఏఈ. శంకర్, పాల్గొన్నారు.

రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న యువకులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని పాత హరిజనవాడ కాలనీ 15, 16 వార్డులలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శివప్రసాద్‌కు కాలనీ వాసులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పాత హరిజనవాడ నుండి రేషన్ షాప్ దుకాణానికి 1.5 కిలోమీటర్ల దూరం ఉంటుందని ప్రతినెల రేషన్ తీసుకోవడానికి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి కాలనీలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరారు.

రైతులు రసీదు తీసుకోవాలి


రికార్డులు తనిఖీ చేస్తున్న ఏఈవో

నవతెలంగాణ-రామారెడ్డి

రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, క్రిమిసంహారక మందులకు దుకాణాల్లో తప్పకుండా రసీదు తీసుకోవాలని రామారెడ్డి ఏఈఓ రాకేష్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. నిలువ రిజిస్టర్, రికార్డులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలను, క్రిమిసంహారక మందులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు సూచించారు.

నాటి ఉద్యమ ఫలితమే..
రంగ చెరువు మరమ్మతు

జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి


పనులు పరిశీలిస్తున్న జడ్పీ ఫ్లోర్ లీడర్

నవతెలంగాణ-రామారెడ్డి

'రామారెడ్డి రంగ చెరువు అలుగు తెగి చెరువు నీరు వృథాగా వెళుతుంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి వంటా వార్పు తో నిరసన తెలుపగా బిఆర్ ఎస్ ప్రభుత్వం స్పందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రంగ చెరువు మరమ్మతుకు రూ 4 లక్షలు మంజూరు కావడంతో నేడు పనులు ప్రారంభిస్తున్నామని' జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. నాణ్యతతో త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అబ్బాయి ప్రసాద్, నామాల రవి, యాదగిరి, గణేష్, బి పేట నర్సింలు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల కాలనీల్లో పాముల బెడద

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలోని బీడీ కార్మికుల కాలనీ (మాలకుచ్చ)లో పాములు కుప్పలు తెప్పలుగా సంచరిస్తున్నాయని వాటి బెడద ఎక్కువైనట్లు కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ బీడీ కార్మికుల కాలనీలో పిచ్చి మొక్కలు దట్టంగా ఏపుగా పెరగడంతో పాములు పదుల సంఖ్యలో సంచరించడంతో కాలనీలోని యువకులు, వృద్ధులు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు పిచ్చి మొక్కలను తొలగించి పాముల బెడద నుంచి తమను రక్షించాలని కాలనీవాసులు కోరుచున్నారు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డిని
కాంగ్రెస్‌లోకి రానివ్వం

కాంగ్రెస్ బీర్కూర్ నాయకుల తీర్మానం


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజక వర్గంలో పోచారం ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బసవరాజ్ పటేల్ తెలిపారు. మంగళవారం బీర్కూరు మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ పోచారం కాంగ్రెస్ పార్టీలోకి రాకుండా బీర్కూరు మండల నాయకులు తీర్మానం చేశారు. బీర్కూరు మండల నాయకుల వినతిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి పోచారం శ్రీనివాసరెడ్డి రానివ్వకుండా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సానిపు గంగారం, విఠల్, హైమద్ , కమలాకర్ రెడ్డి తదితరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి మల్లేష్ యాదవ్ తండ్రి గొల్ల నరసయ్య సోమవారం మృతి చెందగా, మంగళవారం స్థానిక ఎంపీపీ నా రెడ్డి దశరథి రెడ్డి తో పాటు బి ఆర్ ఎస్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, లింబాద్రి నాయక్, జంగం లింగం, ఆకుల రాజయ్య, రెడ్డి మల్లేష్, హనుమల రాజయ్య తదితరులు ఉన్నారు.

గురుకుల డిగ్రీ కాలేజీలో
స్పాట్ కౌన్సెలింగ్ ప్రారంభం

- ఈ నెల 22 వరకు చివరి గడువు : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-కామారెడ్డి

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్‌ల కోసం కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. 22 వరకు స్పాట్ కౌన్సిలింగ్ కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఆర్ అన్నపూర్ణ తెలిపారు. సరంపల్లి ఎక్స్ రోడ్ వద్ద గల గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు తమ స్టడి ఒరిజినల్ సర్టిఫికేట్, రెండు ఫోటోలు , ఆధార్ కార్డు నఖలు టిజియూజిసేట్ హాల్ టికేట్ లేదా ర్యాంక్ కార్డు లను తీసుకురావాలని, మరో రెండు జిరాక్స్ సెట్లు కూడా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7901097707 నెంబర్ కు సంప్రదిం చాలని పేర్కొన్నారు.

పోచారం కాంగ్రెస్‌లో చేరికపై ప్రకంపనలు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండలంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న పుకార్లు షికారు చేయడంతో ప్రకంపనలు మొదలయ్యాయి. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఏ రకంగా చేరతారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాసరెడ్డి రాబోతున్నారని పుకార్లు రావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ నాయకులు వహీద్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని పురాణీపేట్ గ్రామంలో "డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్"ను మంగళవారం ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్‌కు ముఖ్యఅతిథిగా యువజన నాయకులు డైడి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, దృఢమైన సంకల్పంతో ముందుకు సాగాలని కొనియాడారు. ప్రారంభ మ్యాచ్‌లో కోనాసముందర్, సంతోష్‌నగర్ మధ్య రసవత్తరంగా మ్యాచ్ జరగగా, సంతోష్‌నగర్ గెలుపొందినట్టు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన వయోవృద్ధుల సంఘ సభ్యులు


వినతిపత్రాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి అనంత ఆంజనేయ స్వామి వయోవృద్ధుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సమస్యలను తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మల్యాల పోశెట్టి, నడిపి మల్లయ్య, బిజెపి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ ఎంత ఉంది..?

- జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్
- గోదాముల్లో తనిఖీలు


రిజిస్టర్‌లను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మాధవనగర్ సొసైటీ ఫర్టిలైజర్ గోదాములను, అలాగే నిజామాబాద్ రూరల్ మండలంలోని వివిధ సొసైటీలను జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ ఎంత ఉందో తెలుసుకున్నారు. ఎరువుల లారీలు వచ్చిన వెంటనే బిల్లులను పిఓఎస్ యంత్రాల్లో నిక్షిప్తం చేయాలని సూచించారు. అమ్మిన ప్రతి బస్తా తాలూకు పూర్తి వివరాలు, రైతుల వివరాలను రికార్డుల్లో పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జాదవ్ హీరా, సొసైటీ చైర్మన్ నాగేశ్వర్ రావ్, సీఈఓ వంశీ కృష్ణ, ఏఈఓ స్వాతిలత, రమాకాంత్ ఉన్నారు.

మూకుమ్మడి రాజీనామాకు సిద్ధం


మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-భీంగల్

స్కూల్ అసిస్టెంట్, తెలుగు హిందీ పండిత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో అర్హత గల యస్‌జిటిలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ భీంగల్ పట్టణ కేంద్రంలోని మండల విద్యావనరుల కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టి మాతృ సంఘాలకు రాజీనామా చేయడానికైనా వెనకాడబోమని అన్నారు. న్యాయం చేయాల్సిన మాతృ సంఘాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటని, ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకుని న్యాయం జరిగేలా చూడాలని, కామన్ సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని లేకపోతే సంఘాల సభ్యత్వానికి రాజీనామాకైనా వెనకాడబోమని తెలిపారు. ఈ నిరసనలో పీఆర్టీయు మండల అధ్యక్షుడు యం.వాసుదేవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి.లక్ష్మీనారాయణ, యం.ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్, చంద్ర దేవ్, రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్, ప్రవీణ్, మండల అసోసియేట్ అధ్యక్షులు ఇ.శేఖర్, చంద్ర శేఖర్, దినేష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రదీప్, హరికృష్ణ, రవి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

యోగా.. వ్యాయామ సాధనం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


యోగా చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ తదితరులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

యోగా వ్యాయామ సాధనమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్స్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిలక్ గార్డెన్‌లో యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపమని వివరించారు. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందన్నారు. స్వామి వివేకానంద, బుద్ధుడు, మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రామ్‌దేవ్ బాబా లాంటి మహానుభావులు యోగ ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని తెలిపారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక జూన్ 21యోగా డేను ఇంటర్నేషనల్ యోగా డేగా జరుపుకునే విధంగా 177 దేశాలు ఐక్యరాజ్య సమితిలో అంగీకారం తెలిపాయని గుర్తుచేశారు. యోగను మన జీవనశైలిలో ఒక భాగాంగా మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉచిత యోగ సెంటర్లను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహించాలన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ బ్రాహ్మానంద సరస్వతి అర్ష గురుకులం, వాసవీక్లబ్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చైతుకుల భూమయ్య, సెక్రటరీ దీకొండ దేవేందర్, చిన్న రవీందర్, సభ్యులు బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వానకురిస్తేనే మొక్కనాటేది

- వర్షంకోసం ఎదురుచూపులు
- హరితహారంలో మొక్కలు నాటేందుకు సిద్ధం
- గుంతలు రెడీ



నవతెలంగాణ-ఆర్మూర్

పదో విడత హరితహారానికి అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. అందులో భాగంగా నర్సరీల్లో పెంచిన మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గానూ అవసరమైన గుంతలను ఉపాధి హామీ కూలీలతో అధికారులు తీయించారు. మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లాలోని ఎంపీడీవోలకు, ఏపీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉన్నతాధికారులు ఇప్పటికే పలు ఆదేశాలు జారీ చేశారు. దీంతో క్షేత్రస్థాయిలో అనువైన స్థలాలను అధికారులు గుర్తించి సిద్ధం చేశారు.

నర్సరీలలో వివిధ రకాల మొక్కలు..

పదో విడత హరితహారం కోసం గ్రామీణ అభివృద్ధి శాఖ నర్సరీలలో వివిధ రకాలైన మొక్కలను పెంచారు. మునగ, నిమ్మ, దానిమ్మ, వేప, కానుగ, చింత, టేకు, ఈత, జామ, ఖర్జూర, అల్లనేరేడు లాంటి వెరైటీ మొక్కలను పెంచారు. వీటితో పాటు గుల్మొహార్, గులాబీ, తెల్ల జిల్లేడు, చక్రం పూలు లాంటి పూలరకాల మొక్కలను సైతం పెంచారు.

ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా..

ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 44.67 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం. గ్రామీణ అభివృద్ధి శాఖకు 25.11 లక్షల టార్గెట్ ఉంది. ఇందుకు గాను గత సంవత్సరం నవంబర్ నెలలోనే 530 నర్సరీల్లో విత్తనాలు వేసి 55 లక్షల వరకు మొక్కలను పెంచారు. ప్రస్తుతం అవి నాటడానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన మొక్కలు చాలావరకు నర్సరీలలో ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి పదివేల మొక్కలను పెంచిన అధికారులు ఆ జీపి పరిధిలో 3700 చొప్పున మొక్కలు నాటాలని లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఖాళీ స్థలాలు రోడ్డుకు ఇరువైపులా గుంతలు తవ్వి సిద్ధం చేశారు. జిల్లాలోని బోధన్ ఉమ్మడి మండలానికి అత్యధికంగా 1,71,524 మొక్కలు, అత్యల్పంగా చందూర్ మండలానికి 23,570 మొక్కలు నాటాలని లక్ష్యం.

హరితహారానికి సిద్ధం చేశాం..



ఉన్నతాధికారుల ఆదేశానుసారం హరితహారానికి మొక్కలను సిద్ధం చేశాం. మండలంలోని అన్ని గ్రామాలలో అదనంగా ఇంటింటికి మొక్కలను సైతం పంపిణీ చేస్తాం. ము నగ చెట్టులో పోషక విలువలు ఎక్కువ ఉంటాయి. ఈ మొక్క లతో పాటు వివిధ రకాల మొక్కలను నర్సరీలలో సిద్ధం చేశాం.

ఏపీఎం సురేష్ ఆర్మూర్.

మండలం	- మొక్కలు నాటే లక్ష్యం
బాల్కొండ	- 52,582
ఆర్మూర్	- 1,02,738
భీంగల్	- 1,24,356
వేల్పూర్	- 93,154
మోర్తాడ్	- 55,238
నందిపేట్	- 1,61,304
మెండోరా	- 54,448
మాకూర్	- 1,30,804
కమ్మర్‌పల్లి	- 71,574
బోధన్	- 1,71,524
చందూర్	- 23,570
ధర్పల్లి	- 1,02,480
డిచ్‌పల్లి	- 1,54,610
ఇందల్వాయి	- 1,06,690
జక్రాన్‌పల్లి	- 1,01,616
మోస్రా	- 25,044
మోపాల్	- 96,868
ముప్కాల్	- 37,582
నవీపేట్	- 1,48,228
నిజామాబాద్	- 83,552
రెంజల్	- 84,186
రుద్రూర్	- 48,634
సిరికొండ	- 1,30,614
వర్ని	- 97,150
ఎడపల్లి	- 82,852
ఏర్గట్ల	- 38,860
కోటగిరి	- 1,31,108

కమ్మర్‌పల్లిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

- కొలతల్లో తేడాతో కూలీలకు అధిక పేమెంట్ పట్ల అధికారుల ఆగ్రహం
- మొక్కలను రీప్లేస్ చేయాలని సూచన



సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌డిఓ సాయన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈనెల 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో 2023-24 సంవత్సరానికి గానూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా చేపట్టిన రూ.3కోట్ల 16లక్షల పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు పరిశీలన నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి చర్చించారు. గ్రామ సభల్లో చర్చించిన అంశాలపై మండల స్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో అధికారులు పరిశీలన నిర్వహించారు. పలు గ్రామాల్లో కొలతల్లో తేడాల మూలంగా కూలీలకు కూలి డబ్బులు ఎక్కువ చెల్లించడం పట్ల సిబ్బందిపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నాటిన మొక్కల్లో 60 శాతం మొక్కలు కూడా ఇష్టం లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు, 60 శాతానికి తగ్గకుండా వెంటనే మొక్కలను నాటించాలని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో చిన్న చిన్న తప్పిదాలు మినహా పనులు జరిగిన తీరు పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, ఎస్ఆర్‌పి సురేందర్, డివిఓ నారాయణ, అంబుడ్స్ మెన్ శ్రీనివాస్, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదానంద్, ఈజిఎస్ ఏపీవో విద్యానంద్, డిఆర్పీలు, ఆయా గ్రామాల పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ ఛానల్ కాలువ పూడికతీత పనులు

- రైతుల సహకారంతో..


జేసీబీతో పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కిసాన్ తాండ గ్రామం నుంచి వెలువడే మురికి నీరుతోపాటు, వర్షపునీరు పంట పొలాల్లోకి రాకుండా నేరుగా చెరువుల్లోకి వెళ్లేలా ఫీడర్ ఛానల్ కాలువ పూడికతీత పనులను రైతులు చేపట్టారు. కిసాన్ తాండ గ్రామానికి చెందిన బోరుమోటర్ ద్వారా వృథాగా వెళ్లే నీటిని సైతం ఈ కాలువ ద్వారా చెరువులోకి పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. రైతులందరూ విరాళం సేకరించి ఈ కాలువ పూడిక తీత పనులను చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

సివిల్స్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్, హైదరాబాద్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల ఉచిత శిక్షణకు ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ, ఎస్సీ స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ రాజగంగారాం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులై, వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాదని, ఆన్లైన్ దరఖాస్తులను ఈ నెల 17 నుంచి జూలై 10వరకు tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష జూలై 21న నిజామాబాద్‌లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 040-23546552, 7702175493 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కారుణ్య నియామకాలు చేపట్టండి

- కండక్టర్ల పోస్టులను భర్తీచేయండి
- బస్టాండ్ ఎదుట బాధితుల ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కారుణ్య నియామకంలో కండక్టర్ల పోస్టుల నియామకాలు చేపట్టాలని బాధితులు కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి నిజామాబాద్ ఆర్టీసీ పరిధిలో పనిచేస్తుండగా చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు కండక్టర్ కారుణ్య నియామకాలు ఇంతవరకు చేపట్టలేదని వారు అన్నారు. అధికారులు తమను పట్టించుకోకుండా ఏదో ఒక సాకు చెప్పి అతి త్వరలో నియామకాలు చేపడతామని చెబుతూ కాలం వెళ్లదీశారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నదని కోడ్ ముగియగానే నియామకాలు చేపడతామని చెప్పి మళ్ళీ మాట దాటేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కారుణ్య నియామకాలలో కండక్టర్ ఖాళీలను భర్తీ చేశారని, కానీ నిజామాబాద్ జిల్లాలో మాత్రం ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. దీనికి సంబంధించి నియామకాల ఉత్తర్వులు జారీ అయినప్పటికీ అధికారులు నియామకాలు చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కారుణ్య నియామకాల కోసం 80 మంది కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని వాపోయారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఆర్ఎం స్పందించి వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు రాకేష్, దిలీప్, కిషోర్, శ్రీధర్, కిరణ్, అనిల్ కుమార్, పద్మ, శైలజ, లక్ష్మణ్, ప్రణయ్, రుత్విక్, వెంకట్, అశోక్, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

- బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్


మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ వాటర్ సప్లయ్ గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ జవాన్లకు 2021 పీఆర్సీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని, కార్మికులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ నెల 20న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కనీస వేతనం రూ.19,500 అమలు కోసం తీర్మానం చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దండు నీతు కిరణ్‌కి బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్‌టియు ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రకటించిన పీఆర్సీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ జువాన్లకు కనీస వేతనం రూ.19,500 ఇస్తే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కార్మిక శాఖ అధికారి, నగర మేయర్‌ను కలిసి ఈనెల 20న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కనీస వేతనం అమలు చేయాలని, 2021 నుంచి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల కనీస వేతన సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని లేనిపక్షంలో సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎల్‌టియు నగర అధ్యక్షులు తిట్టే రాజు, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా నాయకులు జి.యాదయ్య, నగర నాయకులు కె.సహదేవ్, రాజులు, పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తు చేసుకోడానికి వచ్చిన ప్రజలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను మంగళవారం అధికారులు స్వీకరించారు. ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హత ఉండి లబ్ది పొందని లబ్దిదారులు తమ వివరాలను అధికారులకు తెలియజేశారు. దీంతో కార్యాలయం వద్ద దరఖాస్తుదారులతో రద్దీ నెలకొంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

తాళం వేసిన ఇంట్లో దొంగతనం

- నగదు, బంగారం చోరీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైల్వేస్టేషన్‌లో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి నగదు, బంగారం దోచుకెళ్లినట్టు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఉండే గురడి పెద్ద గంగారాం సోమవారం మదనపల్లి గ్రామంలోని తన కూతురు ఇంటికి వెళ్లాడు. మంగళవారం 5 గంటల సమయంలో గురడి పేద్ద గంగారాం ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగుల గొట్టి బీరువాలో ఉన్న రూ.10 వేల నగదు, బంగారు మాటీలు, బుట్టలు దొంగలించుకుపోయారు. గంగారాం తమ్ముడు గంగాధర్ దీనిని గమనించి అన్నకు సమాచారం అందజేశాడు. గురడి పెద్ద గంగారాం ఇంటికి వచ్చి బీరువా తెరిచి చూసేసరికి నగదు, బంగారం దొంగిలించుకుని పోయినట్లు ఇదే విషయాన్ని డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ తిరుపతి వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం నాలుగున్నర గంటల సమయంలో మండలంలోని బ్రాహ్మణపల్లి బ్రిడ్జి వద్ద 44వ జాతీయ రహదారిపై అదిలాబాద్ పట్టణానికి చెందిన బంకలవాడు బాలాజీ (50) అనే వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతను అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడు రెండు రోజుల క్రితం నందిపేట్ మండలం కంఠం గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఆర్మూర్‌కు వచ్చి అక్కడి నుంచి బ్రహ్మణపల్లి ఎన్‌హెచ్ 44 బ్రిడ్జిపైకి వచ్చి ఆదిలాబాద్‌కు వెళ్లడానికి ఏదైనా వెహికల్ దొరుకుతుందేమోనని నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే చనిపోయాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముగియనున్న పదవీకాలం

జులై 24తో జెడ్పిటిసి, ఎంపీటీసీల పదవీకాలం కంప్లీట్

నవతెలంగాణ-మోపాల్

జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం జులై 24వ తేదీన ముగియనున్నది. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేసినట్టు జెడ్పీ ఎన్నికలను కూడా వాయిదా వేస్తుందా..?, లేకపోతే పదవీకాలం ముగియగానే ఎన్నికలు నిర్వహిస్తుందా? అనేది వేచి చూడాల్సిందే. అయితే ఈ ఎన్నికల్లో యువత పోటీచేసేందుకు ఆసక్తి చూపుతోంది. ఎప్పుడెప్పుడా ఎన్నికలు అనే ఉత్సాహంతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాలను నిర్వీర్యం చేసిందనే విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలకు రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వమైనా జడ్పీటీసీ, ఎంపీటీసీలు గుర్తించి సరిపడా నిధులిస్తుందా? లేదా? అనే గందరగోళం నెలకొంది.

రోజురోజుకీ రాజకీయ నిరుద్యోగిత పెరిగిపోతుండడంతో ఆ పార్టీలోనే ఆశావాహులు ఎప్పుడెప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తుందోనని రోజులను లెక్కించుకుంటున్నారు. మండల స్థాయిలో చక్రం తిప్పాలన్నా.. మండలాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలన్నా. ఎంపీపీ, జడ్పిటిసి పదవులతోనే సాధ్యమవుతుంది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంపీపీ, జడ్పిటిసిలకు అరకొర నిధులు మంజూరు చేసి ఆ వ్యవస్థను చాలా నిర్వీర్యం చేసిందనేది కాదనలేని సత్యం.

మోపాల్ మండలం కొత్త మండలంగా ఏర్పడి దాదాపు సంవత్సరాలు గడుస్తోంది. అయినా మండల పరిషత్ కార్యాలయానికి సొంత భవనం లేదు. మండల కేంద్రంలో ఓ చిన్న భవనాన్ని అద్దెకు తీసుకొని కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అందులో స్థలం సరిపోక ఎంపీపీతో పాటు మండల ఆఫీస్ సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిషత్ సమావేశాలు నిర్వహించాలంటే మండల కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న రైతు వేదికకు వెళ్లాల్సి వస్తుంది. ఒకానొక సమయంలో ఆఫీస్ మెయింటెనెన్స్‌కి డబ్బులు లేక అద్దెకి తీసుకున్న భవనానికి అద్దె కట్టక ఆ భవన యజమాని తాళం వేసిన రోజులు సైతం ఉన్నాయి. మోపాల్ మండల పరిషత్ ఒక్కటే కాదు ఉమ్మడి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన మండలాల్లోనూ ఈ దుస్థితి నెలకొంది. పేరుకే పెద్ద పదవులు అయినా.. నిధులు మాత్రం శూన్యం. ఈ పదవులకు నిధులు లేకపోవడంతో వారిని సర్పంచ్‌లు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది రాజకీయ జీవితం ఎంపీపీ, జడ్పిటిసి పదవుల నుంచి ప్రారంభమవుతుంది. కానీ కనీసం ఎంపీపీకి మండల్ ఆఫీస్‌లో ఒక ఛాంబర్ మండలాధికారులందరూ



పరోక్షంగా తనకిందనే ఉంటారు. ఎంపీపీ పదవి కంటే జడ్పిటిసి స్థాయి పెద్దదైనా మండల కేంద్రంలో ఎక్కడ కూడా ఆయనకు కుర్చీ కూడా ఉండదు. ఒక ఛాంబర్ కూడా ఉండదు. కేవలం జిల్లా పరిషత్‌లో మాత్రమే గౌరవం ఉంటుంది. ఒక జిల్లా పరిషత్ చైర్మన్‌కు మాత్రమే క్యాబినెట్ ర్యాంకుతో పాటు మంచి గౌరవ వేతనంతో మంచి అలవెన్స్‌లు పొందుతున్నారు. కానీ జెడ్పిటిసిలకు మాత్రం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనమే సరిగా రావడం లేదు. మండలంలోని తన పరిధిలో నిధులు లేకుండా గ్రామాలకు ఎక్కడ కూడా తమ నిధులను మంజూరు చేయకుండా అడ్డుకట్ట వేశారు. ఇక గ్రామాలలో ఎంపీటీసీలకు మాత్రం వార్డు మెంబర్‌కు ఉన్న ప్రాధాన్యత కూడా లేదు. ఇప్పటికైనా జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్త ప్రభుత్వమైనా వారికి సరైన స్థాయి, సముచిత స్థానం ఉంచేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

గుండెపోటుతో సీనియర్ పాత్రికేయుడు మృతి



అంత్యక్రియల్లో పాల్గొన్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు అశోక్ మంగళవారం గుండెపోటుతో మరణించారు. ఈ సందర్భంగా జరిగిన అంతిమయాత్రలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, పాత్రికేయులు, మిత్రులు పెద్దఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, కోటపాటి, కంచిట్టి గంగాధర్, అయ్యప్ప శ్రీనివాస్, చక్రు, సంజయ్‌సింగ్ బబ్లు, గోర్త రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ, పోల సుధాకర్, పూజా నరేందర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఎంవీఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్



వాహన ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-భీంగల్

ఆర్మూర్ డివిజన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం భీంగల్‌లో వెహికల్ చెకింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. భీంగల్, కమ్మర్‌పల్లి ఎస్సైలు హరిబాబు, రాజశేఖర్‌ల పర్యవేక్షణలో వాహనాలను ఆపి తనిఖీ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు ఎంవీఐ వివేకానందరెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో మైనర్ పిల్లలు వాహనాలు నడపడం, పరిమితికి మించి వాహనాలపై ప్రయాణం చేయడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు వివరించారు. నిబంధనలు పాటించని వాహనాల యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పోలీసులు, ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

స్టూడెంట్ మార్చ్‌ను విజయవంతం చేయండి

- పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు




మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థి సంఘల స్టూడెంట్ మార్చ్‌ను విద్యార్థులు విజయవంతం చేయాలని (ఎన్ఎస్‌యుఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏబీపీఎస్‌యు) ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్టూడెంట్ మార్చ్‌ను విజయవంతానికి ఏసీపీని కలిసి అనుమతి కోరారు. ఈ సందర్భంగా ఏబీపీఎస్‌యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. నేడు అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నీట్‌కి వ్యతిరేకంగా నిరసన చేపడుతున్నామన్నారు. అదే విధంగా నీట్ విద్యార్థులంతా కలసి ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని తెలిపారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని వివరించారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం, అలాగే వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందని చెప్పారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అంజలి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, జిల్లా అధ్యక్షులు మహేష్, విద్యార్థి సంఘాల నాయకులు గణేష్, ఏబిపిఎస్‌యు దీప్, శివాజీ, సతీష్, చింటు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత బాల్కొండ



విజేతగా నిలిచిన జట్టుకు బహుమతి అందజేత

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఫైనల్ మ్యాచ్ బాల్కొండ-కొత్తపల్లి జట్ల మధ్య జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బాల్కొండ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 84 పరుగులు చేయగా, తర్వాత బ్యాటింగ్ చేసిన కొత్తపల్లి జట్టు 72 పరుగులకే ఆల్ అవుట్ అయి రన్నర్‌గా నిలిచింది. విజేతగా నిలిచి మొదటి బహుమతిని గెలుపొందిన బాల్కొండ జట్టుకు రూ.21వేల నగదుతో పాటు కప్‌ను, రన్నర్‌గా నిలిచిన కొత్తపల్లి జట్టుకు రూ.11వేల నగదుతో ద్వితీయ బహుమతిని ఏఎస్సై రాజేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బాల్కొండ జట్టుకు చెందిన రమేష్ కైవసం చేసుకున్నాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ తబ్రేస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నర్సారెడ్డిలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇఫ్తేఖారోద్దీన్, కో ఆప్షన్ మెంబర్ ఫయాజ్ అలీ, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గాండ్ల రాజేష్, నాయకులు మాసం గోపి, పిట్ల దయాకర్, తోపారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 25 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు హరీష్, తబ్రేస్, అబ్రర్, వెంకట్, షబ్బీర్ తెలిపారు.

ఆరు వారాలుగా డబ్బులొస్తలేవ్

ఉపాధి కూలీలకు అందని కూలి

- పనిప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కరువు
- పనులు చేస్తున్న డబ్బులు రావడం లేదని కూలీల ఆందోళన

నవతెలంగాణ-మాక్లూర్

ఎండలో సైతం ఉపాధి కూలీలు పనులు చేస్తున్నప్పటికీ వారికి వెంట వెంటనే రావాల్సిన డబ్బులు సకాలంలో రాకపోవడంతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు.

మండలంలో మొత్తం జాబ్ కార్డులు 14 వేల వరకు ఉన్నాయి. ప్రస్తుతం మండలంలో 5వేల మంది ఉపాధి కూలీలుగా పనులు చేస్తున్నారు. అయితే చేసిన పనికి వేతనాలు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వసతులు కరువు..

ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశంలో అధికారులు కూలీలకు నీటి వసతి, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలి. ఎండాకాలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు ఉన్నపటికీ ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదు. పనులు చేసి సేద తీరడానికి టెంట్లు వేయించాల్సి ఉన్నా.. కూలీలు మాత్రం ఎండలోనే ఉంటున్నారు.

డబ్బులు రావటం లేదు..

గత ఆరు వారాలుగా ఉపాధి హామీలో కూలీలుగా పనులు చేస్తున్న వారికి సకాలంలో డబ్బులు రావడం లేదని ఉపాధి హామీ కూలీలు తెలుపుతున్నారు. కూలీ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. సకాలంలో డబ్బులు



ఎండలోనే ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

రాకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు.

కూలి వెంటనే చెల్లించాలి

ఉపాధి హామీల్లో పనులు చేస్తున్న కూలీలకు వెంట వెంటనే డబ్బులు వేయాలి. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి.

- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కొండ గంగాధర్

త్వరలోనే వస్తాయి

ఉపాధి హామీలో పనులు చేస్తున్న కూలీలకు వెంటవెంటనే డబ్బులు రావాల్సి ఉండగా వారికి పై నుంచి రావడం లేదు. ఉన్నత అధికారులకు సైతం తెలియజేస్తున్నాం. త్వరలోనే వస్తాయి.

- ఏపీఓ ఓంకార్

కూరగాయలు మస్తు పిరం

- టమాట కిలో రూ.80 నుంచి 120
- పచ్చిమిర్చి రూ.120



సంతలో టమాట విక్రయాలు..



సంతలో కూరగాయల విక్రయం

నవతెలంగాణ-ఎడపల్లి

"ఏం గొనేటట్లు లేదు.. ఏం దినేటట్లు లేదు.. నాగులో నాగన్న ధరలిట్ల మండవట్టె.. నాగులో నాగన్న ధరలమీద ధరలెక్కె.. నాగులో నాగన్న.." అనే ఓ సినిమాలోని పాట ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. కూరగాయల ధరలు రోజురోజుకూ ఎగబాకడంతో సామాన్య ప్రజలు కూరగాయలు కొందామంటేనే జంకుతున్నారు.

రోజురోజుకు నిత్యావసరాల సరుకులు పెరగడంతో పాటు కూరగాయల ధరలు పెరగడం సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతోంది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ప్రతి మంగళవారం వార సంత జరుగుతుంది. ఈ సంతకు మండలంలోని మంగల్‌పాడ్, ఎడపల్లి, కుర్నాపల్లి, తానాకలాన్, పోచారం, బాపూనగర్, జంలం, వడ్డెపల్లి, ఏఆర్‌పీక్యాంపు, అంబం.వై గ్రామాల ప్రజలు వచ్చి వారానికి సరిపడా కూరగాయలను కొనుగోలు చేస్తుంటారు. అయితే మంగళవారం జరిగిన వార సంతలో కూరగాయలు ధరలు విపరీతంగా ఎగబాకాయి. టమాట ధర కిలోకు రూ.80 నుంచి వంద పలకగా.. పచ్చి మిర్చి రూ.120, ఉల్లిగడ్డ రూ.50, బెండకాయ, బీరకాయ, వంకాయ కిలో రూ.80 ధర పలికాయి. అయితే కూరగాయల ధరలు పెరగడంతో కిలో కొనుగోలు చేయాల్సిన ప్రజలు చాలామంది అర్ధకిలో, పావుకిలో మాత్రమే కొనుగోలు చేశారు. ఏదిఏమైనా కూరగాయల పెరగడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయాలంటేనే జంకుతున్నారు.

తగ్గిన కూరగాయల సాగు..

ఎడపల్లి మండలంలో గతంతో పోలిస్తే సాగుతగ్గింది. మండలంలోని వడ్డెపల్లి గ్రామంలో గతంలో చాలామంది రైతులు కూరగాయలు సాగుచేసేవారు. సాగుచేసిన వాటిని ఎడపల్లి మండల కేంద్రంలోని వారసంతకు తెచ్చి విక్రయించేవారు. అయితే క్రమంగా కూరగాయల సాగును తగ్గించి వరి పంటతో పాటు ఇతర పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో ప్రస్తుతం ఎడపల్లి మండల కేంద్రంలోని వారసంతకు బోధన్ మండలంలోని పెంటాకలాన్, చిన్నమావంది, పెద్దమావంది, బర్దీపూర్ గ్రామాలతో పాటు, వర్ని, మోస్రా మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రైతుల నుంచి వ్యాపారులు కూగాయాలను కొనుగోలు చేసి ఎడపల్లి సంతలో విక్రయిస్తున్నారు. అలాగే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో కొనుగోలు చేసి సైతం ఎడపల్లిలో వ్యాపారులు కూరగాయలను విక్రయిస్తుంటారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

- తరుచూ విద్యుత్ సరాఫరాలో అంతరాయం
- గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంగళవారం గ్రామస్తులు ముట్టడించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అప్రకటితంగా కరెంటు కోతలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధిత ఏఈ నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల కేంద్రానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సీఎండీ నుంచి ఆదేశాలున్నప్పటికీ తరుచూ కోతలు విధిస్తున్నారని అన్నారు. మండల కేంద్రంతో పాటు కజ్జర్ల, బరంపూర్, రుయ్యాడి గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నప్పటికీ మూడు గ్రామాల సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. కాని మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సమస్య ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వారం రోజుల నుంచి విద్యుత్ సరఫరాలో గంటల తరబడి అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. రుయ్యాడి గ్రామ సబ్ స్టేషన్ నుంచి మండల కేంద్రానికి అత్యవసర సమయంలో విద్యుత్తు సరఫరా చేసే అవకాశం ఉన్నప్పటికీ ఆ శాఖ అధికారి పట్టించుకోవడం లేదంటూ, మండల కేంద్రవాసులు మండిపడ్డారు. అధికారులతో గ్రామస్తులు మాట్లాడగా సమస్యను పరిష్కరిస్తామంటూ సమాధానం ఇచ్చినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆసం రవి, ఎలుగు ఆనంద్, హర్ష వేణు, నర్సారెడ్డి, మార్కొండ రూపేష్, శ్రీకాంత్, ఉశన్న, రావుల రవి, శంకర్ యాదవ్, గోగరి వేణు, రావుల రవి పాల్గొన్నారు.

170 కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

- మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావలలోని సర్వే నెంబర్ 170లో నివాసం ఉంటున్న నిరుపేదల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.వెంకట నారాయణ అన్నారు. మంగళవారం కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ ఇన్‌చార్జి మేనేజర్ జాదవ్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట నారాయణ మాట్లాడుతూ దాదాపు 100 కుటుంబాలు గత ఎనిమిది సంవత్సరాల నుంచి 170 కాలనీలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని, చిమ్మ చీకట్లో గత్యంతరం లేని పరిస్థితుల్లో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి సౌకర్యాలు లేకుండా నివసిస్తున్న పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తాగునీరు, కరెంటు సౌకర్యం, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని అలాగే పేదలు నివసిస్తున్న ఇండ్లకు ఇంటి నెంబర్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్రజి హరీశ్, మడావి గణేష్, పీవైఎల్ జిల్లా నాయకులు మెస్రం మారుతి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దండేకర్ వామన్, నాయకులు పెరిక గంగమ్మ, తారాభాయి, రఫీక్, మనోజ్, తౌఫిక్, వర్షా రోహిత్, సుఖ్ దేవ్, ఖయ్యూం పాల్గొన్నారు.